ప్రచురణయోగ్యమైనది.

భారతదేశ సర్వోన్నత న్యాయస్థానము

క్రిమినల్ అప్పీలు సంబంధిత అధికార పరిధి

క్రిమినల్ అప్పీల్ నెంబర్. 1876/2019

యస్.యల్.పి (క్రిమినల్) నెంబర్. 5487/2019.

ఖాజా బిలాల్ అహమ్మద్ ..........అప్పీల్ దారుడు

వర్సెస్

తెలంగాణ రాష్ట్రం మరియు ఇతరులు ...........ప్రతివాదులు

తీర్పు

**డా** ॥ధనంజయ వై. చంద్రచూడ్, న్యాయమూర్తి.

1. అక్టోబర్ 25, 2018 నాడు ఇచ్చిన నిర్బంధ ఉత్తర్వులను సవాలు చేసిన దానిలో, జూన్ 13,, 2019 నాటి ఉత్తర్వుల ద్వారా తెలంగాణా రాష్ట్ర హైకోర్ట్ ద్విసభ్య ధర్మాసము కొట్టివేసినది.

2. అప్పీల్ దారుడును సెక్షన్-3లో ఉపసెక్షన్ 2 క్రింద అయిన తెలంగాణా చట్టం క్రింద బూట్లెగ్గర్స్, డెకాయిట్స్ మాదకద్రవ్యాల నేరస్థులు, గూండాలు, అనైతిక ట్రాఫిక్ నేరస్థులు, భూకబ్జా నేరస్థులు, నకిలీ విత్తినాల నేరస్థులు, పురుగు మందుల నేరస్థులు, ఎరువుల నేరస్థులు, ఆహార కల్తీ నేరస్థులు, నకిలీపత్ర నేరస్థులు, షెడ్యుల్ చేసిన సరుకుల నేరస్థులు, అటవి నేరస్థులు, గేమింగ్ నేరస్థులు, లైంగిక నేరస్థులు, పేలుడు పదార్థముల నేరస్థులు, ఆయుధ నేరస్థులు, సైబర్ నేరము గల నేరస్థులు మరియు వైట్ కాలర్ లేదా ఆర్థిక నేరస్థుల చట్టం 1986'. క్రింది సదరు ఉత్తర్వులను నవంబర్ 2, 2018 నాడు, పోలీస్ కమిషనర్, రాచకొండ, కమిషనరేట్ వారిచే జారి చేయబడినవి. దాని సారాంశము ఈ క్రింది విధముగా ఉన్నది :

> " అయితే, అపరాది ఖాజా బిలాల్ అహమ్మద్, తండ్రి. ఖాజా హసన్, వయస్సు 41 సంవత్సరాలు, వృత్తి వ్యాపారం. చార్మినార్, హైద్రాబాద్ ఒక "గూండా " అనియు, మరియు అలవాటుగా నిరంతరం చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడుతున్నాడని, నా ముందు సమాచారం ఉంచబడినది. క్రిమినల్ ముఠా నాయకుడిగా, సభ్యుడుగా వ్యవహరించుచు, గూండాయిజం చర్యలు చేయుచు మరియు హైద్రాబాద్ నగరం మరియు రాచకొండ

కమిషనరేట్ యొక్క పోలిస్టేషన్ పరిధులలో హత్య /హత్యాయత్నం అల్లర్లు/ నేరపూరిత అపరాధాలు చేయుచు, మరియు ప్రభుత్వ ఉద్యోగు లపై దాడి వంటి దారుణమైన మరియు హేయమైన నేరాలకు పాల్పడుచు, మరియు తద్వారా ఆ ప్రాంతంలోని అమాయక సాధారణ ప్రజలలో హాని, భయాందోళనలు మరియు భీభత్సం కలిగించినారు. అట్టి అతని నేరకార్య కలాపాల కారణంగా, అతను స్థానికంగా ఉండుట ప్రజా జీవిత క్రమాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నందున మరియు దాని వలన సమాజంలో శాంతి, ప్రశాంతతను, సామాజిక సామరస్యము భంగపరుచటయే కాకుండా, ప్రజా కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రతి కూలంగా ప్రభావితంచేయుచున్నది. "

"తెలంగాణ నేరస్థుల చట్టం 1986, ఆ ఉత్తర్వులలో హైదారాబాద్ నగర పరిధిలో వివిధ నేరాల క్రింద అతనిపై నమోదు కాబడిన 14 కేసులను సూచించుట జరిగినది. ఈ కేసులు 2007 మరియు 2016 మధ్య నమోదు కాబడినవి. భారత శిక్షాస్మృతి 1860లోని సెక్షన్ 323 మరియు 341 క్రింద అప్పీలుదారునిపై కేసులలో. ఒకటి లోక్ అదాలత్లో రాజీపడినది అని పేర్కొన్నారు. నాలుగు కేసులలో అప్పీలుదారు నిర్దోషిగా ప్రకటించడినారు, ఐదు కేసులను స్పెషల్ దర్యాప్తు బృందం హైద్రాబాద్ నకు బదిలీ చేసినట్లు పేర్కొన్నారు. మరియు నాలుగు కేసులు విచారణలో ఉన్నవి.

సదరు నిర్బంధ ఉత్తర్వు ఈ క్రింది విధంగా ఉన్నది :

" పై కేసులు, అతని పూర్వనేర చరిత్ర మరియు ప్రవర్తనను సూచించుచున్నవి. కేసులు రిజిష్టర్ చేయబడినను పోలీసులు అరెస్టు చేసినప్పటికిని, హైద్రాబాద్ సిటీకి చెందిన పి.యస్. రెయిన్ బజార్లో రౌడిషీట్ నిర్వహించ బడుతున్నప్పటికి, అతను తన నేరపూరిత జీవన విధానాన్ని సరిచేయలేకపోయినాడు, మరియు బాయిల్ బైల్ పై బయటకు వచ్చిన వెంటనే ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నాడు.

సదరు నిర్బంధ ఉత్తర్వులో ఇంకా పేర్కొన్నది ఏమనగా, సదరు అప్పీల్ దారుడు రాచకొండ కమీషనరేట్ లోని పి.ఎస్. అబ్దుల్లాపూర్ మెట్ నందు, నేర సంఖ్య 178/2018 భారత శిక్షాస్మృతి. 364, 302, 120 బి మరియు 506 సెక్షన్లతో చదువబడిన సెక్షన్ 34 తో కూడిన దానిలో ఇరికించినన్నట్లు, మరియు అది పరిశీలనలో ఉన్నట్లు పేర్కొనబడినది. "సదరు అపరాధి మరియు అతని సహచరుల ప్రమాదకరమైన కార్యకలాపాలు, హైద్రాబాద్ సిటి మరియు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నివసిస్తున్న సాధారణ ప్రజల మనస్సులలో భయాందోళనలు మరియు, అభద్రతా భావాన్ని కలిగించాయని,

తద్వారా ఆ ప్రాంతం యొక్క శాంతి మరియు ప్రశాంతతకు భంగం కలిగిస్తుందని పేర్కొన్నారు. పబ్లిక్ ఆర్డర్ని నిర్వహణకు ఆటంకముందని, సంతృప్తి చెంది ఈ క్రింద పొందపరిచిన విధంగా పోలీస్ కమీషనర్ నిర్బంధ ఉత్తర్వులను ఆమోదించినారు.

" అయితే, నేను, మహేష్ ఎం. భగవత్, ఐ.పి.యస్, పోలీస్ కమిషనర్, రాచకొండ, నా ముందు ఉంచిన విషయాలను పరిశీలించినందున సంతృప్తి చెందుతున్నాను. అపరాది ఖాజబిలాల్ అహమ్మద్ పదే పదే తనను తాను నాయకుడు / సభ్యుడిగా వ్యవహరించడం ద్వారా గూండాయిజం పద్ధతిలో మునిగిపోతున్నాడని, క్రిమినల్ ముఠా మరియు హత్య /హత్యప్రయత్నాలు/వ్యవస్థీకృత పద్ధతిలో అల్లర్లు వంటి దారుణమైన నేరాలకు పాల్పడటం వలన సాధారణ ప్రజల మనస్సులలో వారి జీవితానికి అభద్రతా భావన కలిగించడం వల్ల సమాజంలో శాంతి మరియు ప్రశాంతతకు భంగం కలుగుతుంది, మరియు ప్రజాక్రమాన్ని నిర్వహించడానికి ఆటంకముగా వ్యవహరిస్తుంది అతను అలవాటుగా మారిన అపరాది మరియు తెలంగాణ, నేరస్తుల చట్టం 1986 ( చట్టం నెంబర్. 13 / 2018లో సెక్షన్ (2) లోని క్లాజ్ (జి) లో నిర్వచించిన " గూండా " )

3. అప్పీల్ దారుడు 26 అక్టోబర్ 2018 నాడు క్రైమ్ నెంబర్. 178/2018లో బెయిల్ అప్లికేషన్దాఖలు చేసినాడు సదరు బెయిల్ను 26 అక్టోబర్ 2018 నాడు 14వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ అనుమతించినారు. దానికి కారణం దర్యాప్తు సంస్థ దర్యాప్తును పూర్తి చేయుటలో సెక్షన్ 167(2)లో పొందుపరిచిన, క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ 1973 విఫలమైనందున అని పేర్కొనబడినది. 26 అక్టోబర్ 2018 నాడు క్రైమ్ నెంబర్.178/2018లో 14వ అదనపు మైట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ గారు బెయిల్ మంజూరు చేసినపుడు, నిర్బంధ ఉత్తర్వులు తేది 25 అక్టోబర్ 2018 ఇచ్చి, వాటిని అప్పీల్ దారునకు రాత్రి 7:45 అందజేసినట్లు చెప్పినప్పుడు అతను జైలోనే ఉన్నాడు.

4. తెలంగాణ రాష్ట్ర నేరస్థుల చట్టం 1986 నందలి సెక్షన్ 3 (3) ప్రకారము పన్నెండు రోజులలో నిర్బంధ ఉత్తర్వులు ధృవీకరించబడ లేదని సదరు నిర్బంధ ఉత్తర్వులను సవాలు చేస్తు అప్పీల్దారుని సోదరుడు తేది 2 నవంబర్ 2018న రిట్పిటిషన్ దాఖలు చేసినారు. 2 నవంబర్ 2018. నాడు నిర్బంధ ఉత్తర్వులను ధృవీకరించినట్లుగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు నకలు అప్పీల్ దారుడు అందజేయబడినది. అప్పీల్ దారుడు సోదరుడు తేది 30 నవంబర్ 2018నాడు హెబియస్ కార్పస్'రిట్ హైకోర్ట్ దాఖలు చేసి, 25 అక్టోబర్ 2018 నాటి నిర్బంధ ఉత్తర్వులను మరియు దానిని ధృవీకరిస్తు తేది. 2 నవంబర్ 2018 నాటి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను సవాలు చేసినారు.

5. రిటిపిటిషన్ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్ లో తేది 27 ఫిబ్రవరి 2019 నాడు అప్పీల్ దారుని ముందుస్తు నిర్బంధం నుండి విడుదల చేయాలని ఆదేశించిన 14వ అడిషినల్ మేజిస్ట్రేట్ గారు క్రైమ్ నెంబర్. 178/2019 26 అక్టోబర్ 2018లో విధించిన షరతులకు లోబడి ఉండాలని ఉత్తర్వులు జారీ చేసినారు. తేది 13 జూన్ 2019 నాటి తీర్పు ద్వారా ఉన్నత న్యాయస్థానం నిర్బంధ ఉత్తర్వులను

సవాలు చేస్తు వేసిన రిటిటిషన్ను కొట్టి వేసినది. అదియే ఇప్పుడు రాజ్యాంగంలో ఆర్టికల్ 136 క్రింద ఈ కోర్టు ముందు విచారణకు దారి తీసినది. .

6. ఇరుపక్షాల వాదనను పరిశీలిచుటకు ముందుగా, నిర్బంధ ఉత్తర్వులలో అప్పీల్దారుని పై పేర్కొనబడిన 14 క్రిమినల్ కేసుల స్థితిని ఒకసారి పరిశీలించుదాము. దీనిని తెలంగాణ రాష్ట్రం తరుపున హాజరు అయిన న్యాయవాది మిస్. బినా మాధవన్ ఒక పట్టిక రూపంలో సమర్పించినారు. సదరు పట్టికను ఈ క్రింద పొందు పరచుచున్నాము.

| క్రమ సంఖ్య | కేసు నెంబర్ | సెక్షన్ క్రింద | ప్రస్తూతం దాని స్థితి |
|---|---|---|---|
| 1. | 305/2012 | 147, 148, 188, 153 సెక్షన్ 149 తో చదువబడిన భారత సీశాసకృతి మరియు 7 క్రిమినల్ లవ్ సవరణ చట్టం 1932 | ఎస్. ఐ. కు బదిలీ చేయబడినది ఇంకా దర్యాప్తులో ఉన్నది |
| 2. | 306/2012 | 147, 148, 332, 188, 153(ఎ) 149 తో చదువబడిన భారత శిక్షాస్మృతి | ఎస్. ఐ. టి. కు బదిలీ చేయబడినది దర్యాప్తులో ఉన్నది |
| 3. | 307/2012 | 147, 148, 332, 188, 153(ఎ) 149 తో చదువబడిన భారత శిక్షాస్మృతి మరియు 7 క్రిమినల్ లవ్ సవరణ చట్టం 1932 | ఎస్. ఐ. టి. కు బదిలీ చేయబడినది దర్యాప్తులో ఉన్నది |
| 4. | 308/12 | 147, 148, 38 2, 149 తో, చదువబడిన భారత శిక్షాస్మృతి | ఎస్. ఐ. టి. కు బదిలీ చేయబడినది దర్యాప్తులో ఉన్నది |
| 5. | 309/2012 | 147, 148, 427, సెక్షన్ 149 తో, చదువబడిన భారత శిక్షాస్మృతి | ఎస్. ఐ. టి. కు బదిలీ చేయబడినది దర్యాప్తులో ఉన్నది |
| 6. | 41/2007 | 147, 148, 324, 506, 153(ఎ) సెక్షన్ 159 తో చదువబడిన భారత శిక్షాస్మృతి | విచారణ పెండింగ్ లో ఉన్నది |
| 7. | 42/2007 | 147, 148, 506, 427, 153(ఎ) సెక్షన్ 159 తో చదువబడిన భారత శిక్షాస్మృతి | విచారణ పెండింగ్ లో ఉన్నది |
| 8. | 44/2007 | 147, 148, 324, 506, 153(ఎ) సెక్షన్ 149 | విచారణ పెండింగ్ లో |

| | | | |
|---|---|---|---|
| | | తో చదువబడిన భారత శిక్షాస్మృతి | ఉన్నది |
| 9. | 43/2007 | 147, 148, 448,427, 506, 153(ఎ) సెక్షన్ 149 తో చదువబడిన భారత శిక్షాస్మృతి | విచారణ పెండింగ్ లో ఉన్నది |
| 10 | 283/2012 | భారత శిక్షాస్మృతి యందలి 149,353, 427, సెక్షన్ 34 తో తపపర్చి జాతపరిచి చదువబడవమనది | విముక్తి పొడినగదేఊ |
| 11 | 257/2009 | 147,353,427,332 సెక్షన్ 149 తో చదువబడిన భారత శిక్షాస్మృతిమరియు సెక్షన్ 7 క్రిమినల్ లవ్ సవరణ చట్టం 1932 మరియు సెక్షన్ 4 పిడి పి పి చట్టం రైన్ బజారే పోలీస్ స్టేషన్ హైదరాబాద్ సిటీ | విముక్తి పొడినగదేఊ |
| 12 | 47/2011 | 447,353, 427, 332 147,353,427,332 సెక్షన్ 149 తో చదువబడిన భారత శిక్షాస్మృతిమరియు సెక్షన్ 7 క్రిమినల్ లవ్ సవరణ చట్టం 1932 మరియు సెక్షన్ 4 పిడి పి పి చట్టం రైన్ బజారే పోలీస్ స్టేషన్ హైదరాబాద్ సిటీ | విముక్తి పొడినగదేఊ |
| 13. | 14/2009 | 447,353, మారియు సెక్షన్ 506 తో చదువబడిన భారత శిక్షాస్మృతి | విముక్తి పొడినగదేఊ |
| 14. | 272/2016 | 341 మరియు 323 తో చదువబడిన భారత శిక్షాస్మృతి | లోక్ అదాలత్ నందు రాజీకాబడినది తేది . 8.09.2017 ఉత్తర్వాల ద్వారా |

7. హైకోర్ట్ ముందు విచారణ సమయంలో, పోలీసు కమీషనర్ ఒక కౌంటర్ ఆఫిడవిట్ దాఖలు చేసినారు. అది ఈ క్రింది విధముగా ఉన్నది.

4.......2009 నుండి 2016 వరకు డిటెన్యూ పై (15) కేసులు అతను చట్ట విరుద్ధమైన మరియు ప్రమాదకర కార్యకలాపాలకు పాల్పడి నందుకు నమోదు అయినట్లు రికార్డులు వెల్లడించినారు. వాటిలో (4) కేసులలో విముక్తి పోందినాడు. పైన చెప్పిన కేసులు అతనికి నేరపూరిత నేపధ్యం ద్వారా సూచించ బడినవి కాని వాటి మీద ఆధార పడలేదు ఈ మధ్య కాలంలో అనగా 2018 లో సదరు డిటెన్యూ క్రైమ్ నెంబర్ 178/2018లో సెక్షన్ 374,302, 120-బి, 506, 34తో కూడిన భారత శిక్షాస్మృతి క్రింది. అబ్దుల్లాపూర్మేట్, పోలీసు స్టేషన్ అయిన రాచకొండ పోలీస్ కమీషనరేట్లో చిక్కుకొని ఉండి, దానిలో సదరు డిటెన్యూ మరియు అతని సహచరులు మృతుడిని అపహరించి ఏకాంత ప్రదేశాన్నికి తీసుకొని వెళ్లీ అతనిని దారుణంగా పోడిచి చంపినారు, తద్వారా ఆ ప్రాంతములో శాంతి మరియు ప్రశాంతతను భంగంపరచడమే కాకుండా, డిటెన్యూ యొక్క కార్యకలాపాలు పబ్లిక్ ఆర్డర్ నిర్వహణకు ప్రతికూలంగా ఏర్పడి అది ప్రజా క్రమము నిర్వహించడానికి ప్రతికూల ప్రభావితం చేయుచున్నది. సదరు కేసు అతని నిర్బంధానికి కారణముగా పరిగణించబడినది.

(ఉద్ఘాటన అందించబడినది)

పై స్టేట్మెంట్ను అదే కౌంటర్ ఆఫిడవిట్ యొక్క మరొక భాగంలో ఈ క్రింద నిబంధనలలో పునురుద్ఘాటించడినది :

అయితే 2009 నుండి 2016 మధ్య కాలంలో అతనిపై నమోదైన కేసులు నిర్బంధ ఉత్తర్వులను అమోదించడానికి పరిగణించడవు. అవి అతని నేర చరిత్రను మాత్రమే సూచించును.

(ఉద్ఘాటన అందించబడినది)

మరో మాటలో చెప్పాలంటే, అప్పీల్ దారునిపై నమోదు కాబడిన క్రైమ్ నెంబర్. 178/2018, భారత శిక్షాస్మృతి 364,302,120-బి మరియు 506, సెక్షన్ 34తో చదువిన దాని ఆధారంగా మాత్రమే నిర్బంధ ఉత్తర్వు సమర్ధించమని కోరినది. సదరు క్రిమినల్ కేస్కు దారితీసిన/ పుట్టుకను, హైకోర్టులో దాఖలు చేసిన కౌంటర్ ఆఫిడవిట్ పేర్కొనబడినది :

**CC**

“ ఎ-1 ఖాజా బిలాల్ అహమ్మద్ ఎఐఎమ్ఐఎమ్ పార్టీలో చురుకైన సభ్యుడు మరియు 2009 ఎన్నికలలో జిహెచ్ఎమ్సి, వార్డ్ నెంబర్. 29కు కార్పోరేటర్గా ఎన్నిక అయినాడు. తదుపరి టిపిసిసిలో చేరినాడు, మరియు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మైనారిటి ఉపాధ్యక్షుడిగా పనిచేయు చున్నాడు. ఎ-1 వివాహము 2006లో శ్రీమతి

రఫత్ సుల్తానాతో జరిగినది, తదుపరి సదరు వివాహం తరువాత కలహాలలో వారు 2018 మార్చిలో కుల పెద్దల సమక్షంలో విడిపోయినారు. మృతుడు సయ్యద్ అకీల్, డిటెన్యూతో కలిసి పనిచేస్తున్నాడు మరియు, అత్త ఇంటి దగ్గరలో నివసించు చున్నాడు తదుపరి సదరు అకీల్ ఎ-1 ద్వారా విడిపోయిన శ్రీమతి రఫత్ సుల్తానను వివాహము చేసికొనినాడు. దానికి ఎ-1కు సమాజములో అవమనాముగా ఉందని మృతుని మీద కక్ష పెంచుకున్నాడు. సదరు మృతులు డిటెన్యూ భార్యను వివాహము చేసుకొనుట వలన తనను అపఖ్యాతి చేసినాదని, ఎ-1 డిటెన్యూ మృతినిపై కక్ష పెంచుకున్నాడు. దీని తర్వాత తన సహచరులలో (ఎ-2 నుండి ఎ-8) వరకు మృతుని తీసివేయాలని ఒక ప్రణాళికను రూపొందించినారు. మరియు అతని ప్రణాళికను అమలు చేయడంలో డిటెన్యూ మరియు అతని సహచరులు మృతుని 03-06-2008, తెల్లవారు జామున కిడ్నాప్ చేసి తీసుకొని అబ్దుల్లాపూర్ మెట్ పోలీసు స్టేషన్ పరధిలోని మజీద్ పూర్ గ్రామంలోని ఒక నిర్మానుష ప్రాంతమునకు తీసుకొని వెళ్ళి, అక్కడే డిటెన్యూ మరియు అతని సహచరులు అతన్ని దారుణంగా పొడిచి చంపినారు. సదరు కేసు విచారణలో ఉంది. మరియు పారిపోయిన నిందితులను పట్టు కొనుటకు, మరియు సాక్ష్యాలను సేకరించు చున్నది.

8. పై కేసులో 90 రోజుల వ్యవధిలో అప్పీల్ దారుని పై చార్జిషీట్ దాఖలు చేయుటలో విఫలమైనందున 26, అక్టోబర్ 2018 లో బైయిల్ పై విడుదల కాబడినారు. ఇప్పటి వరకు ఎటువంటి చార్జిషీట్ దాఖలు చేయబడలేదు.

9 . ఆ నేపద్యంలో, అప్పీల్ దారుని యొక్క సీనియర్ న్యాయవాది అయిన శ్రీ సిద్ధార్థా లూత్రా, ఈ క్రింద వాటిని నొక్కి సమర్పించినారు.

I. పోలీస్ కమీషనర్ గారు నిర్బంధ ఉత్తర్వుల **తేది. 25** అక్టోబర్ 2018 నాటివి **పాత** మరియు పూర్వ కార్యకలాపాలపై **ఆధార పడినారు**, మరియు సదరు నిర్బంధ **ఉత్తర్వుల** మధ్య సామీప్యత **లేదా** ప్రత్యక్ష సంబంధం లేదు క్రైమ్ నెంబర్.178/2018 మినహా ఎందుకనగా **అది** 2007 మరియు 2012 మధ్య **సంవత్సరాలకి** సంబంధించినవి.

i) నిర్బంధ ఉత్తర్వులలో 15 కేసులు పేర్కొనబడినవి కాని క్రైమ్ నెంబర్. 178/2018 సెక్షన్ 302, మరియు 364 క్రింద రిజిష్టర్ కాబడిన ఆ ఒక్క కేసు మీదనే ఆధారపడినారు.

Ii) డిటెన్యూ మీద ఉన్న 15 కేసులలో, 6 కేసులలో విముక్తి కాబడినాడు, ఎనిమిది కేసులు విచారణలో ఉన్నవి, వాటిలో నాలుగు కేసులు 2007 సంవత్సరం ముందు నాటివి, మరియు 4 కేసులు 2012 వరకు ఉన్నవి, ఒక క్రైమ్ నెంబర్. 178/2018 సెక్షన్ 302 మరియు 364 క్రింద ఉన్న నేరం మాత్రమే దర్యాప్తు పెండింగ్లో ఉన్నది.

iii) నేటికి తేది. 3 జూన్ 2018 నాటి క్రైమ్ నెంబర్. 178/2018లో చార్జిషీట్ దాఖలు చేయబడలేదు.

iv) ప్రతివాదుల సమ్మతితో, ఒకే ఒంటరి కేసు పై నిర్బంధ ఉత్తర్వులు జారీ చేయబడినవి.

V)

నిర్బంధ ఉత్తర్వులు చెల్లవని సమర్పణకు మద్దతుగా, ఈ కోర్ట్ తీర్పులైన సామ అరుణ వర్సెస్ తెలంగాణ రాష్ట్రం'లక్ష్మణ్ ఖతిక్ వర్సెస్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, రామేశ్వర్ షా వర్సెస్ జిల్లా మేజిస్ట్రేట్ బుర్ద్వాన్", మరియు యుమ్మాన్ ఒంగ్బీ **లెంబి** లేమా వర్సెస్ మాణిపూర్ రాష్ట్రం 12 స్థితిపై ఆధారపడినారు.

II నిర్బంధ ఉత్తర్వులను మూడు నెలలోపు ధృవీకరించని యెడల **అవి** తానంతట అవే వెనుకకు తీసుకొనబడును.

(i) అప్పీలుదారుడు 25 అక్టోబర్ 2018 నుండి 27 ఫిబ్రవరి 2019, వరకు నాలుగు నెలలు నిర్బంధములో ఉన్నాడు, కాని ప్రభుత్వ వారిచే అట్టి నిర్బంధమును సెక్షన్ 12 క్రింది ధృవీకరించబడలేదు :

(ii) సమాచార హక్కు చట్టం 13 క్రింద తేది. 2 జూలై 2019 నాడు అప్పీలుదారుని సోదారుడు, సూపరింటెండెంట్, కేంద్ర కారాగారము, చర్లపల్లి, మేడ్చల్ జిల్లా వారికి సమర్పించిన అర్జీ నందు, జైలు అధారిటి వారికి అప్పీల్ దారునికి సంబంధించిన నిర్బంధ ఉత్తర్లును ధృవీకరించినట్లు గాని లేక వెనకకు తీసుకొన్నట్లు గాని సమాచారము లేదని పెర్కొనినారు.

(iii) 28 డిసెంబర్ 2018 నాటి నిర్ధారణ ఉత్తర్వులు మొదటిసారిగా రికార్డులో ప్రస్తుత విచారణ సమయంలో, ప్రత్యేక లీవ్ పిటిషన్లోపు అదనపు ఆధారంగా రికార్డులో ఉంచబడినది..

(iv) 28డిసెంబర్2018నాటి నిర్ధారణ ఉత్తర్వులు హైకోర్టు గాని లేదా, 18జూలై2019నాడు ఈ కోర్టు ముందు దాఖలు చేసిన మొదటి కౌంటర్ అఫిడేవిట్లో ప్రస్తావించలేదు

(v) నిర్ధారణ ఉత్తర్వులను జైళ్ళ సూపరింటెండెంట్ కేంద్ర కారాగారము వారు "వెంటనే నిర్బంధ ఉత్తర్వులను డిటిన్యూకు అంద చేయాలి "అని పేర్కొనబడినది.

(vi) నిర్బంధ ఉత్తర్వులను మూడు నెలల కాలనికి మించి కొనసాగించడం మంచిది కాదు, సదరు ప్రభుత్వం వారు దానిని 3 నెలల్లో ధృవీకరించాలి. అతని వాదనను బలపరచడానికి, ఈ కోర్టు తీర్పు నిర్మల్ కుమార్ కండీల్వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా 14 మరియు చెరుకూరి మణి వర్సెస్ చీఫ్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము "లను ఉటకించినారు.

III **అక్టోబర్** 25, 2018 **నాటి** నిర్బంధ ఉత్తర్వు నందు **అప్పీలు** దారునకు సెక్షన్ 167 సి.ఆర్.పి.సి. క్రింద విధిగా **బెయిలు** మంజూరు చేయవలెనని ప్రత్యేకముగా పేర్కొనబడినది. కావున అట్టి ఉత్తర్వు **బెయిలు** మంజూరు చేయుననెడి అనుమానముతో **మాత్రమే** జారీ చేయబడినది.

(i) డిటెన్యూ ఉత్తర్వులు కేవలం బెయిలు మంజూరు చేయుననెడి అనుమానముతో మాత్రమే జారీ చేయబడినదే తప్ప, ఈ కోర్టు కామరున్నిస్సా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా"కేసులో చెప్పబడిన దానిని ప్రామాణికముగా తీసుకొనబడలేదు దానిలో ఈ క్రింది విధముగా చెప్పబడినది :

"13 ఒక వ్యక్తి ఒక కేసులో అదుపులో ఉన్నపుడు నిర్బంధ ఉత్తర్వులు చెల్లుబాటు అగును. (1) ఉత్తర్వులను ఆమోదించే వ్యక్తికి వాస్తవముగా అతను అదుపులో ఉన్నాడని తెలిస్తే (2) అతని ముందు ఉంచిన ఆధారాలు నమ్మకంగా ఉంటే (ఎ) నిజంగా అతనకి బెయిల్ పై విడుదల అయ్యే అవకాశం ఉంటే, మరియు (బి) ఒక వేళ విడుదల కాబడితే అతను ప్రజాకార్యక్రమాలకు ప్రతికూలంగా పాల్పడతాడు మరియు (3) అతను అలా చేయకుండా నిరోధించడానికి అతన్ని అదుపులోనికి తీసుకోవడం చాల అవసరము అని భావిస్తే."

Iv సాధారణ చట్ట ప్రకారము తగిన చర్యలు మరియు నివారణలు అందుబాటులో ఉన్నపుడు ముందుస్తు నిర్బంధ ఉత్తర్వులను జారీ చేయవలసిన అవసరం **లేదు** :

V అక్టోబర్ 25, 2018 నాటి **నిర్బంధ** ఉత్తర్వులు సెక్షన్ **3** (2) **క్రింది 8 రోజుల** ఆలస్యంగా నిర్ధారించబడినవి.

VII అప్పీలుదారుడు క్రైమ్ **నెంబర్** 178 / 2018**లో** అరెస్టు చేయబడినారు, మరియు **అక్టోబర్** 26, 2018న సెక్షన్ 167 సి.ఆర్.పి.సి. క్రింద చట్టబద్ధమైన బెయిల్ పొందినాడు అప్పీలుదారుడు అదుపులో ఉన్నపుడు డిటెన్షన్ ఉత్తర్వులు ఇవ్వబడినవి. అప్పీలుదారుడు మధ్యంతర ఉత్తర్వులు **జారీ అయ్యే** ఫిబ్రవరి 27,2019 వరకు అదుపులో ఉన్నాడు సదరు ఉత్తర్వులు **జూన్** 13, 2019 పిటిషన్ ను హైకోర్టు కొట్టి వేసే వరకు అమలులో ఉన్నది. సదరు హైకోర్టు ఉత్తర్వులో బాధపడిన అప్పీలుదారు **ఈ కోర్టు** యొక్క వెకేషన్ బెంచు **అర్ధించగా జూన్** 25, 2019 నాడు వాయిదా పడినది. స్పెషల్ **లీవ్** పిటిషన్ **జూలై 1** 2019 నాడు లిస్ట్ అయినది, మరియు నోటీసును 2 వారాలలో తిరిగివచ్చునట్లు ఉత్తర్వులు ఇవ్వడినవి. సదరు విచారణ **వివిధ** తేదీలలో లిస్ట్ **కాబడి**, అంతిమ ఉత్తర్వు **కొరకు** వాదానలు వినబడినవి.

10. మరో వైపు తెలంగాణ రాష్ట్రం తరపు హాజరైన న్యాయవాది మిస్ బినా మాధవన్ క్రింద విధముగా సమర్పించినారు.

I) సాధారణ పరిస్థితులలో, డిటైనింగ్ అధారిటి యొక్క సంతృప్తి విషయంలో, కోర్టులు జోక్యం చేసుకొనవు. ఈ కోర్టు తీర్పు అయిన సుబ్రమణియన్ వర్సెస్ తమిళనాడు రాష్ట్రం "విషయములోని తీర్పు మీద ఆధారపడినారు.

II) ఒక్క నేరం చేసినా, నిర్బంధ ఉత్తర్వు అంశం చట్టబద్ధం అగును :

III) అక్టోబర్ 25, 2018 నాటి నిర్బంధ ఉత్తర్వులు నవంబర్ 2, 2018 నాడు తెలంగాణ నేరస్థుల చట్టం 1986లోని సెక్షన్ 3(3) క్రింద ఆమోదించబడినవి. కావున ఆర్డర్ను నిర్ధారించడంలో జాప్యం లేదు..

IV) డిసెంబర్ 12, 2018 నాడు సలహా మండలి యొక్క ఉత్తర్వులు సంక్రమముగా ఆమోదించడినవి, మరియు రాష్ట్ర ప్రభుత్వం సదరు నిర్బంధ ఉత్తర్వులను డిసెంబర్ 28, 2018 నాడు ధృవీకరించినది.

V) నిర్బంధ క్రమంలో, గతంలోని క్రిమినల్ కేసులు ఒక సూచన మాత్రమే, మరియు మతపరమైన అల్లర్ల కేసులతో సంబంధం ఉన్న అనేక సందర్భాలను అప్పీలుదారుని నేపధ్యాన్ని సూచించడానికి మాత్రమే, మరియు

VI) తన మాజీ భార్యను వివాహము చేసుకొన్న వ్యక్తిని దారుణంగా హత్య చేసిన కేసులో అప్పీలుదారుడు చిక్కు కొన్నాడు మరియు నేరం యొక్క స్వభావానికి సంబంధించి, అప్పీలుదారుడు బెయిల్పై విడుదల అయితే, ప్రజాకార్య క్రమాలు నిర్వహించడాని ఆటంకంగా పాల్పడునని నిజమైన అవకాశ ఉన్నదని, డిటెన్యూ అధారిటికి, సంతృప్తి చెందినచో, నిర్బంధమునకు తెరతీయు అధికారము డిటెన్యూ అధారీటికి గలదు.

11. ప్రతివాది సమర్పణ పరిశీలనకు వచ్చినది.

12. "గూండా" అనే వ్యక్తీకరణ తెలంగాణా నేరస్థుల చట్ట 1986లో ఈ క్రింది నిబంధనలలో నిర్వర్తించబడినది.

(జి) గూండా"అనగా ఒక వ్యక్తి, అతను లేదా ఒక ముఠా సభ్యుడు లేదా నాయకుడు, శిక్షార్హమైన నేరాలకు అలావాటు పడ్డాడు, లేదా పాల్పడటానికి సహాయపడటానికి ప్రయత్నించువాడు అధ్యాయం XVI లేదా అధ్యాయం XVII లేదా అధ్యాయం XXII భారత శిక్షాస్మృతి క్రింద శిక్షార్హుడు.

సెక్షన్ 3లో నివారణ నిర్బంధ ఉత్తర్వులు చేసే అధికారం గురించి చెప్పబడినది.

3.(1) ప్రభుత్వం ఏదైనా, బూట్-లెగ్గర్, డెకాయిట్, మాదకద్రవ్య అపరాధి, గూండ,అనైతిక ట్రాఫిక్ అపరాధి(భూకబ్జాదారుడు, నకిలీ విత్తన అపరాధి, పురుగు మందుల అపరాధి, ఎరువుల అపరాధి, ఆహారణ కల్తీ అపరాధి, నకిలీ పత్ర అపరాధి, షెడ్యూల్ సరుకుల అపరాధి, అటవీ అపరాధి, జూదం అపరాధి, లైంగిక అపరాధి పేలుడు పదార్థముల అపరాధి, ఆయుధ అపరాధి, సైబర్ నేరముల అపరాధి, మరియు వైట్ కాలర్ అపరాధి, లేదా ( ఫైనాన్సియల్ అపరాధి ) పబ్లిక్ కార్య క్రమములు నిర్వర్తించుటకు ఆటంకముగా ఏర్పడినచో, అతనిని నిరోధించాలనే ఉద్దేశ్యంతో, అలాంటి వ్యక్తిని అదుపులో తీసుకోవాలని ఆదేశించుట అవసరం.

(2) ఒక జిల్లా మేజిస్ట్రేట్ లేదా పోలీసు కమిషనర్ యొక్క అధికార పరిధిలో ఏదైన ప్రాంతములో లేదా ప్రబలంగా ఉన్న పరిస్థితులకు సంబంధించి, ప్రభుత్వం అలా చేయాల్సి వచ్చినది అని సంతృప్తి చెందితే, లిఖితపూర్వ ఉత్తర్వుల ద్వారా జిల్లా మేజిస్ట్రేట్ లేదా పోలీసు కమిషనర్ ఉపసెక్షన్ 1లో ఉన్నట్లుగా సంతృప్తి చెందితే, తమ అధికారమును ఆ ఉపసెక్షన్ ప్రకారం వినియోగించ వచ్చును :

అయితే దీని క్రింద ప్రభుత్వం ఇచ్చే మొదటిసారి ఉత్తర్వులు ఈ ఉపసెక్షన్ క్రింద మూడు నెలలకు మించరాదు. కాని ప్రభుత్వం అలా చేయడం ఇంకా అవసరం అని భావించితే, సంతృప్తి చెందితే ఉత్తర్వులు పొడిగించటానికి సవరణ చేయవచ్చును, కాని అటువంటి వ్యవధి ఎప్పటికప్పుడు ఏ సమయములోనైన మూడునెలలకు మించరాదు.

(3) ఏదైన ఒక ఉత్తర్వు ఈ ఉపసెక్షన్ (2)లో పేర్కొన్న ఏదైన ఉత్తర్వు ఒక అధికారి ఇచ్చినపుడు, ఆ ఉత్తర్వుకు కారణం మరియు అతని అభిప్రాయం ప్రకారం వివరాలతో కలిపిన వాస్తవాలతో ప్రభుత్వానికి నివేదించవలెను. అలాంటి ఉత్తర్వులు ప్రభుత్వం ఆమోదించకోతే 12 రోజులకు మించి అమలులో ఉండదు.

సెక్షన్ 11 సలహా బోర్డు ముందు ఉన్న విధానమును గూర్చి వివరించును.

"11.(1) సలహా బోర్డు దాని ముందు ఉంచిన విషయములను పరిగణలోనికి తీసుకున్న తరువాత, ప్రభుత్వం నుండి లేదా ప్రభుత్వం ద్వారా లేదా సంబంధిత వ్యక్తి నుండి ఒక కేసు గురించి, సలహా బోర్డు ఏదైన

సంబంధిత వ్యక్తిని, వినాలని భావించితే, వారిని వ్యక్తిగతంగా విచారించి అతనిని నిర్బంధములో తీసుకున్న తేది నుండి ఏడు వారములలోపు తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించవలెను. (2) సలహాదారుడి నివేదికలో సంబంధిత వ్యక్తిని నిర్బంధించడానికి తగిన కారణం ఉందా లేదా అనే దానిని, సలహా బోర్డు యొక్క అభిప్రాయాన్ని దానిని ఒక ప్రత్యేక భాగంలో పేర్కొనాలి. (3) సలహా మండలి సభ్యులలో అభిప్రాయ బేధం ఉన్నపుడు, అటువంటి సభ్యులలో ఎక్కువ మంది అభిప్రాయం, బోర్డు అభిప్రాయంగా పరిగణించడును. (4) సలహా బోర్డు యొక్క అభిప్రాయములు నివేదికలోని కొంత భాగాన్ని మినహాయించి సలహా బోర్డు యొక్క నివేదిక చర్యలు రహస్యముగా ఉంచబడతాయి. (5) ఈ సెక్షన్ లోని ఏ అంశము కూడా, నిర్బంధ ఉత్తర్వులు ఇవ్వబడిన ఏ వ్యక్తికిని సలహా మండలికి సంబంధించిన ఎట్టి విషయములోను న్యాయవాది ద్వారా హాజరు అయ్యే అవకాశం కల్పించదు.

సలహా బోర్డు యొక్క నివేదిక అందిన తరువాత తీసుకోవలసిన చర్యలు సెక్షన్ 12 సూచించుచుంది.

" 12.(1) ఒక వ్యక్తి నిర్బంధానికి దానికి తగిన కారణం ఉందని సలహా బోర్డు నివేదించిన సందర్భములో, ప్రభుత్వ అట్టి నిర్బంధ ఉత్తర్వులను ధృవీకరించవచ్చు, అయితే అది సెక్షన్ 13లో పేర్కొన్న కాలానికి మించకుండా లేదా వారు సరిపోవునను అనుకున్నంత కాలము వరకు.

(2) సలహా బోర్డు, వారి అభిప్రాయములో ఒక వ్యక్తిని నిర్బంధములో తీసుకోవడానికి ప్రభుత్వానికి కారణము లేదని నివేదించినచో, ప్రభుత్వ నిర్బంధ ఉత్తర్వులను ఉపసంహరించుకోని సదరు వ్యక్తిని వెంటనే విడుదల చేయాలి.

సెక్షన్ 13లో గరిష్ట నిర్బంధ కాలం సూచించును

"13. ఈ చట్టం ప్రకారం చేసిన నిర్బంధ ఉత్తర్వులను అనుసరించి, సెక్షన్, 12 క్రింద ధృవీకరించబడిన నిర్బంధ ఉత్తర్వులు, నిర్బంధించిన తేది నుండి 12 నెలలకు మించ కూడదు".

13. ప్రస్తుత కేసులో నిర్బంధ ఉత్తర్వులలో అప్పీలుదారునిపై 2007 మరియు 2016 మధ్యకాలంలో దాఖలు అయిన 14 కేసులను సూచించబడినవి రాష్ట్ర ప్రభుత్వం తరుపున

అందించిన చార్టు నందు, సదరు 14 కేసులలో ఐదు కేసులు 2012కు సంబంధించి దర్యాప్తు కోరకు ఎస్.ఐ.టి.కు బదిలీ చేయబడినవి, అందులోఎటువంటి మార్పు లేదు. 2007కి సంబంధించి 4 కేసులు విచారణలో ఉన్నాయి. 2009, 2011,మరియు 2012 నాటి. 4 కేసులలో అప్పీలుదారుడు నిర్దోషిగా ప్రకటించబడినారు. 2016 కేసుకు సంబంధించి, సెప్టెంబర్ 8, 2017నాడు లోక్ అదాలత్ నందు రాజీకాబడినట్లు తెల్పినారు.

14. సామ **అరుణ వర్సెస్** స్టేట్ ఆఫ్ తేలంగాణ 18 అనే కేసులో తెలంగాణా అఫెండర్స్ యాక్ట్ 1986లో పొందు పర్చబడిన అంశములను వివరిస్తూ ఈ న్యాయస్థానము ఈ క్రింది విధముగా తీర్పు చెప్పింది:

" 16. కాబట్టి, విశదమయ్యేదే మనగా, 1986నాటి చట్టము క్రింద నిర్బంధించు అధికారము ఒక వ్యక్తి సార్వజనీన వ్యవస్థ (పబ్లిక్ ఆర్డర్)ను భంగపర్చు వ్యవహారములలో పాల్గొనుట, లేదా కొనసాగించుట లేదా అట్టి వ్యవస్థను భంగపర్చు లేదా భంగపర్చ గల ఏదైనా ఒక చర్యగై కొనుట, లేదా అట్టి కార్యములలో పాల్గొనుటకై సాధన సామాగ్రి సమకూర్చుకొనుటను నిరోధించుటకు మాత్రమే ఉపయోగించవలెను. నిర్బంధములోనున్న వ్యక్తి అట్టి కార్యకలాపములో పాల్గొనునని గాని, లేదా అట్టి కార్యములలో పాల్గొనుటకు సాధన సామాగ్రి సమకూర్చుకొను చున్నాడని గాని నిర్ణయానికి వచ్చుటలో అతని గత ప్రవర్తన లేదా కార్యకలాపాలను పరిగణనలోనికి తీసుకొనవలెననుటలో ఎట్టి సందేహము లేదు. ఎందుకనగా అటువంటి వ్యక్తులు చాలా మంది తమ నేరపూరిత చర్యలలో ఒకే వరవడి అనుసరిస్తారు. అయితే, ఏమనగా, ఆ గతం ఎంత మేరకు అని ప్రస్తుతం నిర్బంధంలోకి తీసుకోవడానికి గల కారణం చూపడానికి కేవలం ఇంత వరకు జరిగిన కార్యకలాపాలను మాత్రమే పరిగణనలోకి తీసుకోనవలెననుటలో ఎట్టి సందేహం లేదు. అనగా, సమీప భవిష్యత్తులో అతను అట్టి కార్యకలాపాలలో పాల్గొనే అవకాశం గలదని, లేదా పాల్గొనుటకు సాధన సామాగ్రి సమకూర్చుకొను చున్నాడని గాని గైకొనే నిర్ణయానికి దారి తీసిన గతకాలపు కార్యకలాపాలు మాత్రమే పరిగణనలోకి తీసుకొనలెను. ( గోలమ్ హుస్సేన్ వరెస్ట్ స్టేట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్ (1974)4 ఎస్సిసి 530: 1974 ఎస్సిసి (సిఆర్ఎస్ఐ) 566) అను కేసులో ఈ కోర్టు ఈ క్రింది విధముగా అభిప్రాయపడినది

"5. నిర్బంధములోని వ్యక్తి సుదూర గతంలో దుష్కార్యము చేసినంత మాత్రం చేత, హేతుబద్ధంగా వ్యవహరించే ఏ అధికారియైను, స్వయంగా గాని, ఇతరత్రా గాని అట్టి వ్యక్తి యొక్క భవిష్యత్ దుశ్చర్యను గూర్చి తృప్తి చెందరాదు. ఇందుకు విరుద్ధంగా తీర్మానించడమంటే ఒక చట్ట పరమైన ఆవశ్యకతయొక్క ప్రతిరూపాన్ని మంజూరు చేయడమే. కాని విరామకాలం యొక్క నెలలను యాంత్రికంగా లెక్కించే ఏ

పరీక్షయైనను సరియైనది కాదు. అదంతా, కార్యకలాపాల స్వభావం-తీక్షత మరియు దానిపై నిర్ణయం, లేక స్వల్పమైనదై సరిదిద్దయోగ్యమైనదా,అనేది మరియు విరామం యొక్క పరిమాణం - స్వల్పమా, దీర్ఘమా - అనేది, మరియు పాల్గనుట గూర్చిన సమాచారం పరిశోధనలోనే బయటపడుట వంటి వానిని విరోధించు చర్యలు తీసుకొనపోవడానికి గల కారణము మొదలైన అంశములపై ఆధారపడి ఉండును. మనం, ఒక్కొక్క కేసు యొక్క పరిస్థితులలో కారణ సంబంధం తెగిపోయింది లేనిది పరిశోధించాలి.

ఏ కేసులోనైనను, తొమ్మిది నుండి పద్నాలుగు సంవత్సరాలకు పూర్వం జరిగినట్లుగా చెప్పబడుతున్న సంఘటనల విషయమై నిర్బంధములోని వ్యక్తి అట్టి కార్యకలాపాలలో ప్రస్తుతం పాల్గొనబోతున్నాడని గాని, లేదా అట్లు పాల్గొనుటకు సాధన సామాగ్రి సమకూర్చుకొనుచున్నాడని గాని తృప్తి చెందడానికి ఆధార భూతం కారాదు,

(ఉద్ఘాటనఅందించబడినది)

ఆ కేసు యొక్క పూర్వపరాల దృష్ట్యా నిర్బంధించబడిన వ్యక్తి నిర్బంధించబడాలనే విషయమై స్వయ తృప్తి చెందడానికి పసలేని భూమికలను పరిగణనలోకి తీసుకొని ఉండవలసింది కాదని, అందుచే నిర్బంధ ఉత్తర్వులు పసలేని భూమికల ఆధారంగా ఇవ్వబడినవని కోర్టు అభిప్రాయపడినది. ఈ కోర్టు ఈ క్రింది విధంగా అభిప్రాయ పడింది :

17. .నిర్బంధ ఉత్తర్వులు, ఒక వ్యక్తి చుట్టు ఉన్న పరిస్థితుల దృష్ట్యా గతకాలంలోని అతని ప్రవర్తన ఆధారంగా భవిష్యత్తులోని అతని నడవడికను గూర్చి చేయబడిన ఒక సహేతుకమైన నిర్ధారణ, పై ఆధారపడి ఉండవలెను, ఒక వ్యక్తి యొక్క గత ప్రవర్తన మరియు అతనిని నిర్బందించవలసిన ఆవశ్యకత మధ్య ఉండవలసిన సజీవము సమీపమునైన సంబంధము ఈ కేసులో తెగిపోయినది. పసలేని సంఘటలపై ఆధారపడిన నిర్బంధ ఉత్తర్వులు, నిర్బంధ ఉత్తర్వులుగా భావింప బడినప్పటికిని వాటిని విచారణ లేకుండా నేరానికి విధించిన శిక్షగా భావింపవలెను. నివారణా చేయు నిర్బంధం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఏమనగ, ఒక వ్యక్తిని నిర్బంధించడం అతనిని ఏదో చేసినందుకు శిక్షించడానికి కాకుండా ఆ పని చేయకుండా నిరోధించడానికి. నివారణార్థం చేయు నిర్బంధం యొక్క ముఖ్య ఉద్దేశ్యమేమనగా, ఒక వ్యక్తిని నిర్బంధించడం అతడు చేసిన ఏదో ఒక పనికి శిక్షించడం కాకుండా అతను ఆ పని చేయకుండా నిరోధించడం, జి. రెడ్డయ్య వరెన్స్. స్టేట్ ఆఫ్ ఎ.పి. (2012) 2 ఎస్ సిసి 389 : (2012) 1 ఎస్సిసి ( సిఆర్ ) 881) మరియు పి.యు. ఇక్బాల్ వరెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ( 1992) 1 ఎసిసిసి 434: 1992 ఎస్ సిసి ( సిఆర్ ) 184 చూడుము.

(ఉద్ఘాటనఅందించబడినది )

15.ప్రస్తుత కేసులో, అప్పీలుదారుడి పై ఉన్న 14 కేసుల పూర్వ నేర చరిత్ర సూచించబడి, నిర్బంధ ఉత్తర్వులు ఇవ్వబడినవి. ఇంకా నిర్బంధ ఉత్తర్వులలో అప్పీలుదారునిపై "రౌడీ షీట్ "గా పి.స్ రెయిన్ బజార్, హైద్రాబాద్ నగరంలో నిర్వహించబడుతోందని, కాని సదరు అప్పీలుదారు" తన నేర జీవన విధానాన్ని సరి చేయలేకపోయాడని" బెయిల్పై విడుదల అయిన తర్వాత కూడ నేరాలకు పాల్పడుతున్నాడని సూచించడమైనది. హైకోర్టులో దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ నందు, డిటైనింగ్ అధారిటి అతని నిర్బంధమునకు "అతని పూర్వనేర చరిత్ర నేపథ్యంలో "అని రికార్డు చేసినట్లు సూచించినది, మరియు వాటిపై ఆధారపడలేదు అని తెల్పినది. అప్పీలుదారునిపై 2009 మరియు 2016 సంవత్సరములలో రిజిస్టర్ కాబడిన కేసులను "అతని నిర్బంధమునకు పామ్రాణికముగా తీసుకోనలేదని నిర్బంధ ఉత్తర్వులలో సూచించినది" వాటిలో అప్పీలుదారుని నేర నేపథ్యం సూచించుట కొరకు మాత్రమే"అని సూచించినది. ఈ సూచన సాధారణముగా పరస్పర విరుద్ధము. వాస్తవానికి ఈ నిర్బంధ ఉత్తర్వులు, 2007 మరియు 2016లో నమోదు కాబడిన క్రిమినల్ కేసులపై ఆధారపడి ఇవ్వబడినది. వాస్తవానికి, నిర్బంధ ఉత్తర్వులను, 2007 మరియు 2016లో రిజిష్టర్ కాబడిన క్రిమినల్ కేసుల నేపధ్యంలోనే ఇవ్వబడినవి. సదరు అభ్యంతరమును అధిగమించడానికి, పసలేని కేసులను ఈ నిర్బంధ క్రమంలో లింకు చేయబడ లేదనియు కేవలం డిటెన్యు యొక్క పూర్వపు నేపధ్యాన్ని సూచించుటకు మాత్రమే అని చెప్పబడుచున్నది. నిర్బంధ ఉత్తర్వు ఆమోదించడానికి పెండింగ్ కేసులు పరిగణలోనికి తీసుకోబడకపోతే, నిర్బంధ ఉత్తర్వులలో వాటిని మొదటి స్థానంలో పేర్కొనుటలోని ఆంతర్యమేమిటి, తెలంగాణ నేరస్థుల చట్టం 1986 యొక్క ఉద్దేశం ఏ వ్యక్తి అయిన పబ్లిక్ ఆర్డర్ను సక్రమంగా నిర్వర్తించుటలో ఆటంకం గావించును అనే ఉద్దేశంలో అతనిని నిరోధించుటకు నిర్బంధము గావించుట దీని కొరకు సెక్షన్ 3 నిర్దేశించునది ఏమనగా, నిర్బంధించే అధికారి, ఒక వ్యక్తిని అదుపులో తీసుకోనేటప్పుడు సదరు వ్యక్తి భవిష్యత్తులో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉందని సంతృప్తి చెందాలి గాని, అసంబద్ధ లేదా చెల్లుబాటు గాని విషయాలపై ఆధారపడకూడదు. సంబంధింత విషయాలపై ఆధారపడి నిర్ణయం తీసుకోవలే గాని, పసలేని వాటిని, జత చేసి సంతృప్తి చెందుకూడదు. సదరు నిర్బంధ ఉత్తర్వులలో అతని పూర్వ నేర చరిత్రను మాత్రమే సూచించాలి, సదరు వ్యక్తి ప్రత్యక్ష సంబంధం కలిగి ఉంటే అతని నిర్బంధం తక్షణ అవసరం అని భావించి నిర్ణయం తీసుకోవాలి. ఒక వేళ అప్పీలుదారుని యొక్క మునపటి నేర కార్యకలాపాలు ప్రజాక్రమాన్ని నిర్వహించటనికి ఆటంకము కలింగించిననేడి దోరణి సూచించినచో, అది నిర్ణయించే అధికారం పై సంతృప్తి ప్రభావం చూపుతుంది. ఏది ఏమైన కారణం యొక్క స్పష్టమైన సూచన లేనపుడు, కేవలం పెండింగ్లో ఉన్న కేసుల సూచన సెక్షన్ 3కు కావలసిన విషయమై సరిపోదు, నిర్బంధ ఉత్తర్వులు ఇవ్వడానికి గతంలోని అసంబద్ధ సంఘటనలను పరిగణలోనికి తీసుకొని నిర్బంధ ఉత్తర్వులు

ఇవ్వడానికి డిటెన్యూ అధారిటికి అధికారము ఇవ్వడానికి అవకాశం లేదు. అటువంటి అసంబద్ధ విషయాలు డిటెన్యూ భవిష్యత్తులో ప్రజా కార్యకలాపాలకు ఆటంకము కలిగించగలడని అనుకో జాలము.

16.పై పరిస్థితి అలా ఉండగా, తెలంగాణనేరస్థుల చట్టం 1986లో సెక్షన్ 12, క్రింద, ఒక వ్యక్తిని నిర్బంధించడానికి తగిన కారణాలు ఉన్నాయని సలహా బోర్డు ఇచ్చిన నివేదికపై ప్రభుత్వం, నిర్బంధ క్రమాన్ని ధృవీకరించ వచ్చును, మరియు దానిని సెక్షన్ 13లో పేర్కొన్న గరిష్ట వ్యవధి మించకుండా కొనసాగించ వచ్చును. ఆ పర్యావసానంగా. సెక్షన్ 12 క్రింద, సలహా బోర్డు యొక్క నివేదిక అందిన తరువాత నిర్బంధాన్ని ధృవీకరించాలా వద్దా అనే దానికి లిఖిత పూర్వకంగా చెప్పే విచక్షణ ప్రభుత్వానికి ఉన్నది. సలహా మండలి నివేదికపై ప్రభుత్వం చేపట్టిన చర్యపై, ఈ కోర్టు యొక్క ముగ్గురు న్యాయ మూర్తుల బెంచ్ నిర్ణయం **షిబాపాద ముఖర్జీ** వర్సెస్ ప్రశ్చిమ బెంగాల్ 19 కేసులో చర్చించబడినది, గౌరవ న్యాయమూర్తి జె.యమ్. షీతల్ వారి తీర్పునందు ఈ క్రింది విధముగా చెప్పినారు.

"6. ప్రస్తుత చట్టము నందలి సెక్షన్ 10, రాష్ట్ర ప్రభుత్వం కేసును బోర్డునకు పరిశీలనార్థం పంపవలెననియు, సెక్షన్ 11, అట్టి తేది నుండి పది వారములలోగా బోర్డు తన నివేదిక సమర్పించవలెనని కోరుచున్నవి. ఈ విధమైన కాల పరిమితి విధించడానికి గల కారణం సుస్పష్టము. అనగా, ఒక **వేళ బోర్డు** నిర్బంధానికి తగిన కారణమున్నదని **నివేదిక** ఇచ్చినచో, నిర్బంధ ఉత్తర్వును ధృవపర్చుటకు మరియు **అట్టి** ఉత్తర్వు **క్రింద** చేయబడిన నిర్బంధమును తనకు ఉచితమని **తోచినంత కాలం** కొనసాగించుటకు నిర్ణయము తీసుకొనుటకు గాను రాష్ట్ర ప్రభుత్వమును బలపర్చుటకు, (సెక్షన్ **12 (1)**.) సెక్షన్ 12లో ప్రముఖమైన మాటలేమనగా నిర్బంధ ఉత్తర్వులను "ధృవపరుచుట" మరియు **ఆ** ఉత్తర్వుల క్రింద చేయబడిన నిర్బంధమును రాష్ట్ర ప్రభుత్వము" ఉచితమని భావించినంత మేర "కొనసాగించుట". ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన ఉత్తర్వు లేక సెక్షన్ 12 (1) క్రింద గైకొన్న నిర్ణయము, రెండు భాగముల **క్రింద** వస్తాయి: అవేమనగా, **(ఎ)** నిర్బంధమునకు తగిన కారణమున్నదని **బోర్డు** ఇచ్చిన నివేదికననుసరించి నిర్బంధ ఉత్తర్వులను ధృవీకరించుట: (బి) మరియు **ఆ** ఉత్తర్వుల ప్రకారం చేయబడిన నిర్బంధమును కొనసాగించవలెనని నిర్ణయించుట. **సలహా బోర్డు నివేదిక** అందిన తరువాత ఒక వేళ ప్రభుత్వము నిర్బంధమును మరి కొంత **కాలం** కొనసాగింప కోరినచో **అది** ఒక ఉత్తర్వు నిచ్చుటగాని, **లేదా అట్టి** ఉత్తర్వును ధృవీకరించు నిర్ణయము తీసికొనుట గాని చేసి నిర్బంధమును కొనసాగించ వచ్చును. ఎందుకనగా, **అట్టి** ఉత్తర్వు **లేదా** నిర్ణయము లేకుండా, నిర్బంధము మూడు నెలల **పిదప** సాధికారముగా మనజాలదు. కావున నిర్బంధ ఉత్తర్వులను ధృవీకరించునట్టి మరియు అట్టి ఉత్తర్వులను అనుసరించి నిర్బంధము కొనసాగించుటకు సంబంధించి

తీసుకొను నిర్ణయము మూడు నెలల లోపున తీసుకోవలెనని సెక్షన్ 12 సుస్పష్టముగా నిర్ధేశించకపోయినప్పటికీ అటువంటి కాలపరిమితి ఆ సెక్షన్లో నిబడీకృతమై ఉన్నది. కారణము సుస్పష్టమై, పై చెప్పినట్లుగా ఒక వేళ బోర్డు యొక్క నివేదిక నిర్బంధము న్యాయ సమ్మతము కాదని ఎంచినచో ప్రభుత్వము ఒక వ్యక్తిని మూడు నెలలకు మించి ఒక్క రోజు కూడ నిర్బంధములో ఉంచ జాలదు. నిర్బంధము మూడు నెలలకు పైగా కొనసాగించుటకు ప్రభుత్వము మూడు నెలల ముందు సరియగు కారణమున్నదని తెలుపు నివేదిక అందుకున్న సందర్భములో మాత్రమే నిర్బంధము మూడు నెలలకు పైగా కొనసాగించగలదు. ఒక వేళ అట్లు ఉత్తర్వును ధృవీకరించు మరియు దాని అనుసరించి నిర్బంధము కొనసాగించు నిర్ణయము జరగనిచో నిర్బంధము చేసిన నాటి నుండి మూడు నెలలు పూర్తియగు నాటికి నిర్బంధము ముగియవలసి ఉన్నది. అటువంటి ఉత్తర్వు లేనిచో నిర్బంధము చెల్లని కారణం చేత అట్టి ఉత్తర్వు లేక నిర్ణయము మూడు నెలలకు ముందే తీసుకొనవలెను.

( ఉద్ఘాటన అందించబడినది )

17. ప్రస్తుత కేసులో, డిటెన్యూ అక్టోబర్ 25, 2018 నుండి ఫిబ్రవరి 27, 2019 వరకు నిర్బంధములో ఉంచబడినాడు. డిటెన్యూ సోదరుడు ఆర్టి.ఐ. దరఖాస్తును, సూపరింటెండెంట్, కేంద్రకారాగాము, చర్లపల్లికి సమర్పించినారు. అతని ప్రశ్న, మరియు వారు అందించిన జావాబు ఈ క్రింది పట్టికలో ఉన్నది

| క్రమ సంఖ్య | వివరములు | ఇవ్వబడిన సమాచారము |
|---|---|---|
| 1. | నా సోదరుడు తేదీ.25-10-2018 నుండి 28-02-2019 వరకు నిర్బంధ ఉత్తర్వులు దరిమిలా నిర్బంధములో ఉండగా, సెక్షన్ 12, " చట్టం 1986" ప్రకారం, సలహా మండలి ముందు హాజరైన 03-11-2018 వాటికి ప్రభుత్వం వారి నుండి, సదరు నిరబంధ ఉత్తర్వులకు సంబందించి నిర్ధారించినట్లు రద్దు కబడినట్లు జైలు ఆధారీటి వారికి ఏదైనా సమాచారము వచ్చినదా ? | డిటెన్యూ ఖైదీ నెంబర్.723 అయిన ఖాజా బిలాల్ అహమ్మద్ తండ్రి ఖాజా హస్సన్ కు సంబందించి, సాధరు |

| | | |
|---|---|---|
| | | డిటెన్యూను సలహా మండలి ముందుకు హాజరు పరచిన తేదీ నుండి సదరు డిటెన్యూను ఈ సంస్థ నుండి విడుదల చేసే నాటికి 03.12.2019 నుండి 28.02.2019 వరకు నిర్బంధ ఉత్తర్వులకు సంబంధించి , నిర్ధారించినట్లు/ రద్దు కాబడినట్లు ఈ సంస్థకు ఎటువంటి ఉత్తర్వులు అంధలేధు. |
| 2. | ఖాజా బిలాల్ అహమ్మద్ డిటెన్యూ నెంబర్.723కి సంబందించిన కేసులో ఎదహియన నిర్ధారణ/రద్దు ఉత్తర్వులు వచ్చినచో, దాని నకలు అతనికి ఇచ్చినారా ? | డిటెన్యూ నెంబర్.723, ఖాజా బిలాల్ అహమ్మద్ తండ్రి ఖాజా హాస్సన్ కు సంబందించి |

| | | |
|---|---|---|
| | | ఎటువంటి నిర్ధారణ/రద్దు కాబడినట్లు ఉత్తర్వులు నకలును డిటెన్యూ ఖైదీకి ఇవ్వబడలేదు. |

18. కమిషనర్ ఆఫ్ పోలీస్, రాచకొండ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినట్లు ధృవీకరించబడిన ఉత్తర్వులను, మొదటిసారి సెప్టెంబర్ 30, 2019న ఈ కోర్టు ముందు విచారణలో దాఖలు చేసిన అదనపు అఫిడవిట్ లో జతచేసినారు. అది ఈ క్రింది విధముగా ఉన్నది :

> "జైళ్ళ సూపరింటెంట్, సెంట్రల్ జైల్, మేడ్చల్ -మల్కాజిరి జిల్లా (అతను డిటెన్షన్ ఉత్తర్వులను వెంటనే డిటెన్యూకు, సరియైన **రసీదు** పోంది అందచేయాలి, మరియు దానిలోని సారాంశమును డిటెన్యూకు అర్ధమయ్యే భాషలో వివరించుటకు ఏర్పాటు చేయాలి, మరియు అట్టి దానిని ప్రభుత్వమునకు వెంటనే నివేదించాలి)".

( ఉద్ఘాటన అందించబడినది )

19.ధృవీకరణ ఉత్తర్వుల ప్రస్తావన హైకోర్టు ముందు గాని, లేదా మొదటిసారి ఈ కోర్టు ముందు దాఖలు చేసిన కౌంటర్ తేది జులై 18, 2019, ప్రస్తావన గావించబడ లేదు. రికార్డులు తెల్పునది ఏమనగా డిటెన్యూపై ధృవీకరణ ఉత్తర్వులు డిసెంబర్ 28, 2018( ఉద్దేశ పూర్వకంగా ఆమోదించిన తేది) డిటెన్యూ నిర్ధంధములో ఉన్నంత కాలము అనగా ఫిబ్రవరి 27, 2019 వరకు ఈ ఉత్తర్వు మొదటిసారిగా, ఈ కోర్టు ముందు దాఖలు చేసిన అదనపు కౌంటర్ అఫిడవిట్లో ప్రస్తావించుట, అటువంటి ఉత్తర్వు సంబంధింత తేదీన ఉనికిలో ఉన్నదా అనే దానిపై తీవ్ర సందేహము కలిగించు చున్నది.

20.అక్టోబర్ 25, 2018 నాటి నిర్బంధ ఉత్తర్వులను ఈ క్రింద తెల్పిన కారణములలో కొట్టి వేయాలి :

(i) డిటెన్యూ అధారిటి అసంబద్ధ కారణములను నిర్బంధ ఉత్తర్వులలో సూచించుట మరియు

(ii) (ii) డిసెంబర్ 28, 2018 నాటి ధృవీకరణ ఉత్తర్వులను ఈ కోర్టు ముందు ఉంచిన తీరు, మొదటి స్థానంలో దాని నిర్ధారణ క్రమము ఉనికిపై సందేహము కలిగించుచున్నది. క్రైమ్ నెంబర్ 178/2018 నమోదుకు సంబంధించి, దర్యాప్తు అధికారులు 90 రోజులలో చార్జీ షీట్

దాఖలు చేయుటలో విఫలమైన ఫలితంగా అప్పీలుదారుడు బెయిల్పై విడుదల అయినాడు. ఇంతకు ముందు సూచించినట్లుగా చార్జీషీట్ ఇప్పటి వరకు దాఖలు చేయబడలేదు. డిటైనింగ్ అధారిటి ఈ నిర్ణయానికి రావడానికి సహేతుకమైన ఆధారంలేదు. అవి :(i) బెయిలుపై విడుదల అయిన తరువాత, అప్పీలుదారుడు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడతాడు: మరియు,(ii) అతన్ని అదుపులోని తీసుకోవడం, అతడు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండ నిరోధించడం అవసరం ( ఈ సందర్భంలో కామరున్నిసా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా చూడండి.

21. తదను గుణంగా మేము అప్పీలును అనుమతించుచు, జున్ 13, 2019 నాడు హైకోర్టు తీర్పు మరియు ఉత్తర్వులను కొట్టి వేయు చున్నాము. తదను గుణంగా నిర్బంధ ఉత్తర్వులు రద్దు చేయబడినవి.

22. పెండింగ్లో ఉన్న అన్ని అర్జీలు కూడ పరిష్కరించినట్లే.

డాక్టర్ ధనంజయ వై. చంద్రచూడ్

న్యాయమూర్తి

హృషికేష్ రాయ్

న్యాయమూర్తి

న్యూఢిల్లీ,

డిసెంబర్ 18, 2019.